**గౌరనీయులైన న్యాయమూర్తి శ్రీ సంజయ్ కుమార్**

**మరియు**

**గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీమతి అనిస్**

**సి.ఎం.ఏ.నెం.28/2016**

**తీర్పు:**

(గౌరనీయులైన *న్యాయమూర్తి శ్రీ సంజయ్ కుమార్ గారిచే వెలువరించబడినది.)*

విద్యావంతుడైన మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి కరీంనగర్, ఓ.ఎస్.నెం.102/2015 లోని ఐ.ఏ.నెం.619/2015 లో తేదీ.26-10-2015 నా జారీ చేసిన ఉత్తర్వు నుండి ఈ సివిల్ మిస్ లేనియస్ అప్పీలు వెలువడినది.

అప్పీలుదారు, దావాలో ఏకైక ప్రతివాది.దావా పెండింగులో ఉండగా, దావా షెడ్యూల్ ఆస్తిని అన్యాక్రాంతము లేక స్వాధీనత సృష్టించుట నుండి అప్పీలుదారుడు/ప్రతివాదిని నిరోధించుటకు నిషేధ ఉత్తర్వు కొరకు, సి.పి.సి ఆర్డర్ XXXIX నిబంధనలు 1 మరియు 2 క్రింద, అంశముగా ఉన్న ఐ.ఎ.ను ప్రతివాది/వాది ద్వారా దాఖలైనవి. అప్పీలులో ఉన్న ఉత్తర్వు ద్వారా, దావా పరిష్కరించబడు వరకు, దావా-షెడ్యూల్ ఆస్తిని అన్యాక్రాంత్రము చేయుట నుండి అప్పీలుదారుడు/ప్రతివాదిని నిరోధించుచూ,గతంలో ఇవ్వబడిన నిషేధ ఉత్తర్వును, విచారణ కోర్టు మధ్యంతర నిషేధ ఉత్తర్వును స్థిరపర్చినది.

తేది.16-02-2015 ఆరోపిత క్రయ పత్రము యొక్క షరతుల ప్రకారం అమలు కొరకు ప్రతివాది/దావా దారుడు అంశముతో దావాను వేసినట్లుగా అప్పీలులోని ఉత్తర్వు యొక్క పరిశీలనా ప్రతిబింబిస్తుంది.అతని ప్రకారం, పేర్కొన్న ఒప్పందము ప్రకారము,చెల్లించవల్సిన మరియు మిగిలిన మొత్తము క్రయ ఒప్పందము ముందు గానే చెల్లించినప్పటికీ, అప్పీలుదారుడు/ప్రతివాది తన పేరు మీద ఆస్తిని నమోదు చేయలేదు.అప్పీలుదారుడు ప్రతివాది ఆరోపిత క్రయ ఒప్పందమును నిరాకరించెను

మరియు అది నకిలీ పత్రాలు అని గట్టిగా పేర్కొనెను. ఈ విషయంలో తాను పోలీసులను ఫిర్యాదు చేసెననియు, అది మేముల వాడ పోలీసు స్టేషన్లో క్రైమ్ నెం.298/2015గా నమోదు చేయబడినదియు ఆయన, తదుపరి పేర్కొనెను.ఈ పరస్పర క్లెయిములను ఎదుర్కొన్నటువంటి విచారణ కోర్టు, ప్రతివాది/దావా దారుని పక్షములో, ప్రాధమికంగా కేసు గాని సంతుల్యత యొక్క అనుకూలతలను గాని కనుగొనినదా అనునది మరియు నిషేధ ఉత్తర్వు ఇవ్వకపోయినట్లయితే, జరగబోవు సరిచేయలేని అన్యాయమును అతను బాధించబడుననిది కూడా ఆశ్చర్య పర్చునట్లుగా, రికార్డు కూడా చేయలేదు.

మరొక ప్రక్క, దావా–షెడ్యూల్ ఆస్తిని అన్యాక్రాంతము చేయుట నుండి నిరోధించబడనట్లయితే వివాదముల బహుళతకు కారణమగునని, అది ప్రతివాది/దావాదారునకు వివక్షగా ఉండునని, విచారణ కోర్టు కేవలం పేర్కొనెను.

మధ్యంతర నిషేధ ఉత్తర్వు ఇచ్చు దశలో, విచారించవల్సిన ప్రాధాన్యతల దృష్టిని కోల్పోవుట వలన, అప్పీలులో ఉన్న ఉత్తర్వు నిలువదను అభిప్రాయంలో మేమున్నాము.విచారణ కోర్టు ద్వారా అటువంటి సాధన లేక పోవుటచే, అప్పీలో ఉన్న ఉత్తర్వు నిలువ జాలదు.వివాదము యొక్క బాహుళ్యమును లేకుండా చేయుటకు, దావా విచారణ పెండింగులో ఉండగా, ఆస్తిని ఇతరులకు బదిలీ చేయుటకు ఉపక్రమించినట్లయితే, అన్యాక్రాంతమును పొందు వ్యక్తి యొక్క, వివరముల కొరకు,ప్రతివాది/దావాదారునికి నోటీసు ఇవ్వవలెనని, అప్పీలుదారుడు/ప్రతివాదిని ఆదేశించుట ద్వారా, దావాలోనే అన్యాక్రాంతము పొందు వ్యక్తిని చేర్చుటకు ప్రతివాది/దావా దారునికి అవకాశమిచ్చును. చెప్పబడిన అన్యాక్రాంతమును సంబంధించి తాజాగా దావాను, ప్రతివాది/వాది వేయవల్సిన అవసరం లేకుండా చేయను.అటువంటి అన్యాక్రాంతమునకు లిస్ పెండెన్స్ సిద్ధాంతము పూర్తిగా అన్వయించును మరియు ప్రతివాది/ వాది, ఏ సందర్భములోనైనా రక్షణలో ఉండును.

పైన పరిశీలనలకు లోబడి,అప్పీలులో ఉన్న ఉత్తర్వు రద్దు చేయబడినది మరియు

అప్పీలు అనుకూలంగా పరిష్కరించబడినది.

పెండింగ్ లో ఇతర పిటిషన్లు ఏవైనా ఉన్నట్లైతే అవి తుది ఉత్తర్వు రీత్యా ముగించబడినవి.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేదు.

సంజయ్ కుమార్, న్యాయమూర్తి

అనిస్, న్యాయమూర్తి

తేదీ: 27.10.2016